TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440




RNI: TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : | సంచిక : 49 | 11- 5 - 2024 శనివారం | పేజీలు : 6 | వెల.4/-



### ఎన్నికల తర్వాత
## కాంగ్రెస్ ఖతం

- అవినీతి చేస్తే రాజకీయాలను వదిలేస్తా
- ఎంపీ ధర్మపురి అర్వింద్

లోక్ సభ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ ధర్మపురి అర్వింద్ కీలక వ్యాఖ్యలు చేసారు. లోక్ సభ ఎన్నికలు పూర్తికాగానే తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందన్నారు. 'కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ నేతలే పడేస్తారని తెలిపారు. ఉత్తమ్, కోమటిరెడ్డి తలచుకుంటే ప్రభుత్వం పడిపోవడం ఎంత సేపు అన్నారు. కేంద్రంలో బీజేపీ మరోసారి అధికారం లోకి రావడం ఖాయం అన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు , నెరవేరని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఐదేళ్లల్లో నా పై ఒక్క అవినీతి ఆరోపణ లేదన్న అరవింద్..తనకంటే ముందు ఉన్న ఎంపీ..ఇప్పుడు అవినీతి చేసి జైల్లో ఉందని కవిత పై కీలక వ్యాఖ్యలు చేసారు. అవినీతి చేసే రోజు వస్తే తాను రాజకీయాలను వదిలేస్తానని చెప్పు కొచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం పసుపు బోర్డు తీసుకొచ్చానని తెలిపారు.

# రూల్స్ మీరొద్దు

- స్ట్రిక్ట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవే
- రేపటి నుంచి హైదరాబాద్ సిటీలో ఆంక్షలు
- అయిదుగురుకి మించి గుమిగూడొద్దు
- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్
- మూడు రోజులపాటు మద్యం షాపుల మూసివేత

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో పోలీసులు హైదరాబాద్ సిటీలో ఆంక్షలను విధించారు. ఈ ఆంక్షలు శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 14వ తేదీ ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని హైదరాబాద్, రాచకొండ, సిటీ పోలీస్ కమిషనర్లు ఉత్తర్వులు జారీ చేశారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఆ రూల్స్‌లో పేర్కొన్నారు. పోలింగ్ పరిధిలో అయిదుగురు కానీ, అంతకుమించి గుమిగూడొద్దని స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకూ అన్ని రకాల ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమల్లో ఉంటుందని తెలిపారు.

### మూడు రోజులు మద్యం షాపులు బంద్

ఏ లైసెన్సు కింద అనుమతి ఉన్నా మద్యం విక్రయాలపై ఆంక్షలు ఉంటాయని పోలీసులు తెలిపారు. 13వ తేదీన పోలింగ్ కేంద్రానికి ఓటర్లు రెండు క్యూలైన్లలో ఉండాలని, పురుషులు, మహిళలకు వేర్వేరుగా మాత్రమే ఉంటాయని తెలిపారు. రెండు కంటే ఎక్కువ లైన్లలో ఉండడాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ ఆదేశాలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలుంటాయని మూడు కమిషనరేట్ల పోలీసు కమిషనర్లు హెచ్చరించారు.

### మద్యం డ్రై డే కచ్చితంగా అమలు

రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ముగిసినప్పటి నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా ఓట్ల లెక్కింపు రోజున మద్యం దుకాణాలు తెరవరాదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు రోజున సాయంత్రం 5 గంటల వరకు



మూసి వేయాలని ఆదేశించారు. ఒకవేళ రీపోలింగ్ ఉన్నట్లయితే ఆ ప్రాంతంలో సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని వెల్లడించారు. మద్యం డ్రై డేను కచ్చితంగా అమలు చేయాలని ఎక్సైజ్ శాఖకు సీఈవో స్పష్టం చేసింది.

**ఆంక్షలు ఇవే..**

- అయిదుగురు మించకుండా ఒక ఇంటి నుంచి ఇంకో ఇంటికి వెళ్లడానికి వీల్లేదు
- మైకులు, స్పీకర్ల ద్వారా పాటలు, ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించడం నిషేధం
- బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలకు అనుమతి లేదు
- వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం నిషేధం
- పోలింగ్ కేంద్రాలకు కిలోమీటరు దూరంలో కర్రలతో కూడిన జెండాలు, తుపాకులు, మారణాయుధాలతో సంచరించడం నిషేధం
- ఆత్మరక్షణ కోసం కర్రలు, తుపాకులు, మారణాయుధాలు వినియోగించడంపై నిషేధం
- మద్యం, కల్లు దుకాణాలు, బార్లు, మద్యం విక్రయించే అన్ని సంస్థలూ మూసేయాలి

### మంచుకొండల్లో
## మహా దేవుడు

**తెరుచుకున్న కేదార్‌నాథ్ ఆలయం**



ఉత్తరాఖండ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేదార్ నాథ్ ఆలయం తలుపులు శుక్రవారం తెరుచుకున్నాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య ఉదయం 7 గంటలకు ఆలయ ప్రధాన తలుపులను అధికారులు తెరిచారు. ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కుటుంబంతో కలిసి తొలి పూజలో పాల్గొన్నారు. కేదారేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఆరు నెలల తర్వాత..

పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్ ఆలయం ఒకటి. చార్ ధామ్ యాత్రలో కేదార్ నాథ్ దేవాలయం సందర్శనలో భాగంగా ఉంటుంది. ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు కేదార్‌నాథ్‌కు చేరుకుని పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే.. శీతాకాలం సందర్భంగా ఈ ఆలయాన్ని మూసివేస్తారు. ఇక దాదాపు ఆరు నెలల పాటు మూసి ఉన్న ఈ ఆలయ తలుపులు భక్తుల దర్శనార్థం నేడు తెరిచారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. సుమారు 40 క్వింటాళ్ల పూలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తులు ఉదయం నుంచే ఆలయానికి క్యూ కట్టి కేదారేశ్వరుడిని దర్శించుకుంటున్నారు.

### 12న బద్రీనాథ్ ఆలయం

మరోవైపు యమునోత్రి ఆలయం కుండా శుక్రవారం ఉదయం 7 గంటలకే తెరుచుకుంది. గంగోత్రి ఆలయం మధ్యాహ్నం 12:20 గంటలకు తెరిచారు. ఇక చార్‌ధామ్ యాత్రలో భాగమైన బద్రీనాథ్ ఆలయాన్ని ఈ నెల 12న తెరవనున్నట్లు బద్రీనాథ్‌కేదార్ నాథ్ ఆలయ కమిటీ చైర్మెన్ అజేంద్ర అజయ్ తెలిపారు.

### బస్సెక్కిన
## రాహుల్, రేవంత్

- ఆర్టీసీ బస్సులో ప్రచారం
- దిల్‌సుఖ్ నగర్ నుంచి లక్డీకాపూల్ దాకా జర్నీ
- ఉచిత బస్సు ప్రయాణంపై ఆరా
- మేనిఫెస్టో ప్రతులు అందజేత
- కాంగ్రెస్‌కే ఓటు వేయాలని అభ్యర్థన



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం రాత్రి తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. మరోవైపు, కేంద్రంలోని బీజేపీ సర్కారుపై విమర్శలు గుప్పించారు. మరోసారి అధికారంలోకి వస్తే బీజేపీ రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ ఆరోపించారు. కాగా, సరూర్‌నగర్ జన జాతర సభ అనంతరం హైదరాబాద్ సిటీ బస్సులో రాహుల్, సీఎం రేవంత్ సందడి చేశారు. తిరుగు ప్రయాణంలో దిల్‌సుఖ్ నగర్ వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కారు. ఈ సందర్భంగా బస్సులోని ప్రయాణికులకు కాంగ్రెస్ పాంచ్ న్యాయ్ కరపత్రాలు రాహుల్ గాంధీ అందించారు.

### ఉచిత బస్సు ప్రయాణంపై ఆరా

తెలంగాణ ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం గురించి మహిళలను రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన యువ న్యాయ్, కిసాన్ న్యాయ్, నారీ న్యాయ్, శ్రామిక్ న్యాయ్ గురించి ప్రయాణికులకు వివరించారు. మహిళలకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.. ఈ సందర్భంగా రాహుల్, రేవంత్‌తో ప్రయాణికులు ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు.

**• ఆర్డర్ ఆర్డర్..**

# ఒక్కరోజే చాన్స్

- 24 గంటల టైమిచ్చిన హైకోర్టు
- వెల్ఫేర్ స్కీమ్ ఫండ్స్ విడుదల చేయొచ్చు
- ఈసీ ఆదేశాలపై కోర్టుకెళ్లిన మహిళలు, విద్యార్థులు
- డీబీటీ నిధుల నిలుపుదలపై హైకోర్టు మధ్యంతర తీర్పు
- కేవలం ఒకే ఒక్క రోజు అనుమతిస్తూ ఆదేశాలు
- అర్ధరాత్రి తీర్పు విడుదల

ఏపీలో ఎన్నికల వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. చర్చనీయాంశంగా మారిన డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) నిధులపై హైకోర్టు స్పష్టత ఇచ్చింది. ఎన్నికల తర్వాత నిధుల విడుదల చేయాలనే ఎన్నికల సంఘం ఆదేశాలపై హైకోర్టు ఒక్క రోజు స్టే విధించింది. అయితే.. ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు నిధుల విడుదల చేయొద్దని కోర్టు స్పష్టం చేసింది. దీంతో.. ఈ ఒక్క రోజులోనే నగదు విడుదలకు అనుమతి ఇచ్చింది. ఇదే సమయంలో కొన్ని షరతులు కూడా కోర్టు విధించింది. నిధుల జమకు కోర్టు అనుమతిఏపీలో డీబీటీల పంపిణీకి లైన్ క్లియర్ అయినట్టు తెలుస్తోంది.

### ఓటర్లు ప్రలోభాలకు గురికావొద్దనే..

59 నెలలుగా లబ్ధి పొందుతున్న వారికి ఏపీ హైకోర్టు గుడ్ న్యూస్ చెప్పింది. విద్యార్థులు, మహిళలు వేసిన పిటిషన్‌పై సానుకూలంగా స్పందిస్తూ తీర్పు వెలువరించింది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎలాంటి ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందించకూడదని ఈసీకి పలు రాజకీయ పార్టీలు ఫిర్యాదులు చేశాయి. అవసరమైతే పోలింగ్ తర్వాత ట్రాన్స్ ఫర్ చేయాలని సూచించాయి. అలాగే



పోలింగ్‌కు ముందు లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడం వల్ల ఓటర్లు ప్రలోభానికి గురయ్యే అవకాశం ఉందని కొంతమంది లీడర్లు ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఈసీ డీబీటీ ద్వారా నిధులు విడుదలను నిలిపివేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు ఈసీకి వివరణ ఇచ్చారు.

### ఒక్క రోజుకే అనుమతి..

నాలుగున్నర ఏళ్లుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమచేస్తున్నామని ఇది ఇప్పటికిప్పుడు తీసుకొచ్చిన పథకం కాదని వైసీపీ నేతలు ఈసీకి వివరించారు. పైగా 58 నెలలుగా ప్రలోభానికి గురవ్వని వారు కేవలం ఈ ఒక్కసారి మాత్రమే ప్రలోభానికి ఎలా గురవుతారని ప్రశ్నించారు. దీనిపై ఈసీ ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోవడంతో కొందరు విద్యార్థులు, మహిళలు, లబ్ధిదారులు కోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు మధ్యంతర తీర్పు ఇస్తూ 24 గంటల్లో నిధుల విడుదల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించింది.

### అక్షయ తృతీయ
## బంగారం ప్రియం

- పెరిగిన గోల్డ్ ధరలు
- నిరాశలో కొనుగోలు దారులు



అక్షయ తృతీయ రోజు బంగారం ధరలు కొనుగోలు దారులను నిరాశపరిచాయి. దేశంలో చాలామంది ఈరోజున బంగారం, లేదా వెండి కొంటే వారి ఇంట సిరి సంపదలు పెరుగుతాయని నమ్ముతారు. దీంతో అక్షయ తృతీయ నాడు బంగారం, వెండి కొనడానికి చాలామంది ఆసక్తి చూపుతుంటారు. ఈ ఏడాది అక్షయ తృతీయ శుక్రవారం వచ్చింది. అయితే ఈరోజు బంగారం ధరలు భారీగా పెరగడంతో కస్టమర్లు నిరాశ చెందుతున్నారు. ఈ రోజు ఉదయం నమోదైన బంగారం ధరల వివరాల ప్రకారం.. 10 గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర ₹850 పెరిగింది. కేజీ వెండి ధర ₹1300 పెరిగింది. అమాంతం భారీగా పెరిగిన ధరలు కొనుగోలుదారులను బెంబేలెత్తియించాయి.

# హోరాహోరీ పోరు-"కాసాని"దే విజయం

**- బడుగు బలహీన వర్గాల నేస్తం జ్ఞానేశ్వర్**
**- ఎంపీ అభ్యర్థిని మెజార్టీతో గెలిపించుకుందాం**
**- బొబ్బిలి మనోజ్ కుమార్ శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు**

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో, చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిచిన బడుగు బలహీన వర్గాల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని గడపగడపను తడుతూ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ గ్రామాన గులాబీ శ్రేణులు అభిమానులు బ్రహ్మరథం పడుతున్నారని శంషాబాద్ మున్సిపాలిటీ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ అన్నారు. గత పది ఏళ్లలో బి ఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధినీ గమనించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నిరంతర విద్యుత్ , మిషన్ భగీరథ , రైతుబంధు, వంటి పథకాలతో ప్రగతి పతం వైపు నడిపిన టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పాలన అద్భుతంగా ఉందని ప్రజలు కొనియాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున చేవెళ్ల నుంచి పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ పట్టు బిగిస్తున్నారు. గెలుపు ఊపులో పయనిస్తున్నారు. వ్యూహాత్మకంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటికే బీసీ నేత అయిన కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యంత వ్యూహాత్మకంగా పార్టీ అధినేత కేసిఆర్ ఆచితూచి ఎంపిక చేయడం జరిగింది. ఇప్పటికే నియోజకవర్గం అంతట జ్ఞానేశ్వర్, ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు . ఇదిలా ఉండగా శంషాబాద్ ముదిరాజ్ సంఘం నాయకులు ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుపై పెద్ద ఎత్తున ఓట్లేసి ఎంపీగా గెలిపించుకొని,కెసిఆర్ రుణం తీర్చుకుందాం. 111 జీవో ఎత్తివేసిన కేసి ఆర్ రుణం తీర్చుకోవడానికి చేవెళ్ల



ప్రాంత ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న ఉమ్మడి రంగారెడ్డి జెడ్పీ మాజీ చైర్మన్, బడుగు, బలహీన వర్గాల పెద్ద దిక్కుగా ఉండి 96 బీసీ కులాలను ఏకం చేసి వారితో పాటు అన్నివర్గాల ప్రజలకు బంధువుగా నిరంతరం ప్రజా సేవలో ముందున్న కాసాని జ్ఞానశ్వర్ ముదిరాజ్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటా.

రాజకీయాలను వ్యాపారంగా మార్చుకున్న కాంగ్రెస్, బిజెపి, అభ్యర్థులకు గులాబీ జెండా సత్తా చూపించాలని 93 కులాల ఏకం చేసిన నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, బీసీ నాయకులందరికీ అందరి కలిసి భారీ మెజార్టీతో,కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును గెలిపించుకుంటామని నాయకుల సమావేశంలో శంషాబాద్, ముదిరాజ్ సంఘం నాయకులు బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఈ సమావేశంలో తెలియజేశారు.

## రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా

ఈ రోజు రామంతాపూర్ డివిజన్ లోని ఉస్మాన్ బిన్ ఆఫ్ఫాన్ మస్జీద లొ ఉప్పల్ MLA బండారి లక్ష్మా రెడ్డి అన్న ఆదేశాలమేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మా అన్న అత్యధిక మెజారిటీతొ మైనారిటీలు అందరు కలిసి కట్టుగా కార్ గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మా రెడ్డి ని గెల్పించాలని ప్రచారంలొ విజ్ఞప్తి చేసారు గతం లొ కాంగ్రెస్ 70 ఎన్ల పాలనలో ముస్లిం మైనారిటీలను ఏ నాడు పట్టించుకున్న పాపణ లేదు kcr పాలనలో మైనారిటీలకు షాదీ ముబారక్ డబుల్ బెదురూమ్ లు ఇన్లు ఇచ్చారు మరియు రాష్ట్రం ఉప్పల్ అంబర్పేట్ ఉప్పల్ లోని కాప్రా మరియు LB నగర్ లొ ముస్లింలకు స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించి ముస్లింల యొక్క అతి పెద్ద సమస్యను తీర్చిన ఘనత %ఖజ=% ప్రభుత్వమే తీర్చిందని మైనారిటీలకు తెలియజేసారు ఏ యొక్క కార్యక్రమంలొ రామాతపూర్ ముస్లింలు నాయకులు %వీణ% ముస్తాక్ %వీణ% జంగిర్ భాయ్ శ్రీకాంత్ గౌడ్ అన్న అశ్వక్ ఖాజా బాషు సిద్ధిక్ రబ్బానీ రిజవాన్ శబ్బు ఆరిఫ్ హనీఫ్ రఫిక్ తదితరులు పాల్గొన్నారు

# మెదక్‌లో గులాబీ జెండా ఎగుర వేస్తాం

**- వెంకట్రాంరెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు.**
**- పాములపర్తి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు**



గజ్వేల్,మర్కుక్,మే,10,మనసాక్షి గొంతుక

రాబోయే ఎంపి ఎన్నికల్లో మెదక్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేసి మరోసారి ఉమ్మడి మెదక్ జిల్లా గులాబీ కంచుకోట అని నిరూపిస్తామని పాములపర్తి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గా ప్రసాద్ గౌడ్,జుట్టు సుధాకర్,మేకల శ్రీనివాస్,చిన్న బోయిని లక్ష్మణ్,అన్నారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మెదక్ గడ్డమీద వెంకట్రామిరెడ్డి అఖండ విజయం సాధించడం ఖాయమన్నారు.రాజీలేని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు గత పదేళ్లలో తెలంగాణ ఖ్యాతిని దేశంలోనే నెంబర్ 1గా నిలిపే దిశలో అన్ని రంగాల్లో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు నడిపిన గొప్ప నాయకుడు కేసిఆర్ అని కొనియాడారు.దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం సహకారం అందించకున్నా కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా తెలంగాణలో అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కెసిఆర్ కొనసాగించి ఒక బలమైన ఆర్థిక సామాజిక పునాదిని రాష్ట్రానికి వేశారని తెలిపారు.కానీ నేడు రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ కక్షసాధింపులతోనే కాలం గడుపుతూ,పాలనను గాలికొదిలేసిందని విమర్శించారు.రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రైతును, వ్యవసాయాన్ని ప్రథమ ప్రాధాన్యతగా తీసుకొని పని చేసి పంట ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తే ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటు కరెంట్ అటు సాగునీళ్లు ఇవ్వకుండా పంటలను ఎండబెతుందని మండిపడ్డారు.ప్రభుత్వానికి ముందుచూపు పట్టింపులేని కారణంగా కరువు పరిస్థితులు అలుముకున్నాయని ఎద్దేవా చేశారు.11 ఏళ్ళు జాయింట్ కలెక్టర్,కలెక్టర్ గా పనిచేసిన వెంకట్రామిరెడ్డి సేవలు వినియోగించుకోవలన్నారు.100 కోట్ల ట్రస్టుతో యువత, మహిళలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రారామిరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు.

## చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా...

**శంషాబాద్ మండలం,మునిసిపాలిటీ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, సురేష్ ముదిరాజ్,మనోజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సమావేశం**
**ముఖ్యఅతిథిగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్**
**కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించుకుందాం**
**బైరమణి మల్లేష్ ముదిరాజ్ రంగారెడ్డి రెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు**
**బడుగు బలహీన వర్గాల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మద్దతిద్దాం రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ హరిచందర్ ముదిరాజ్,**






మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో,శంషాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మెరుగు సురేష్ ముదిరాజ్ అధ్యక్షతన శంషాబాద్ లో ముదిరాజుల విస్తృత సమావేశం జరిగింది ఇందులో ముఖ్యఅతిథిగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్, రంగారెడ్డి రెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బైరమణి మల్లేష్ ముదిరాజ్ ,రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ హరిచందర్ ముదిరాజ్ , శంషాబాద్ 17వ వార్డు కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, మచ్చ కార సంఘం నాయకులు సురేష్ ముదిరాజ్ ,బిఆర్ఎస్ కార్యదర్శి వీరమల్ల హనుమంతు ముదిరాజ్ , స్థానిక ముదిరాజ్ నాయకులు బొబ్బిలి కృష్ణయ్య ముదిరాజ్, జీర్కొని శంకర్ ముదిరాజ్, రామ్నాథ్ ముదిరాజ్, సుదర్శన్ ముదిరాజ్, చెక్కల రఘునందన్ ముదిరాజ్, కుందేలు సిద్ధులు ముదిరాజ్,బొబ్బిలి దీపక్ ముదిరాజ్ నూకం మురళి ముదిరాజ్. తదితర ముదిరాజ్ నాయకులు పాల్గొనడం జరిగింది .93 బీసీ కులాలను ఏకం చేసిన నాయకుడు .చేవెళ్ళి పార్లమెంట్ నియోజకవర్గం బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారిని భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించుకుందామని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగినది.

## ఇంటింటికి కాంగ్రెస్ నాయకుల ఎన్నికల ప్రచారం.ఎండి యూసుఫ్...



మన సాక్షి గొంతుక/కూకట్పల్లి/ ప్రతినిధి విఠల్

రామకృష్ణ నగర్ లో ఇంటింటికి కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రామకృష్ణ నగర్ జనరల్ సెక్రెటరీ ఎండి యూసుఫ్ ఆర్ లక్ష్మి యాకయ్య లక్ష్మణ్ సతీష్ శిరీష మహదేవీ తదితరులు పాల్గొన్నారు

## పసుపు బియ్యంతో బసవేశ్వరుని భారీ చిత్రం

**భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు**

గజ్వేల్,మే,09,మనసాక్షి గొంతుక

శివుడే సత్యం,శివుడే నిత్యం అని నమ్మిన బసవేశ్వరుని జయంతి పురస్కరించుకుని పసుపు బియ్యాన్ని ఉపయోగించి,వినూతన ఆలోచనతో బసవేశ్వరుని భారి చిత్రాన్ని అత్య అద్భుతంగా రూపొందించి శుక్రవారంనాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు.సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం



వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బసవేశ్వరుడు చిన్నతనం నుండి దైవ చింతన ఉండేదని. జంగముడిగా జన్మించిన ఆయన ఆది నుండి శివతత్వాన్ని తనలో జీర్ణింపజేసుకున్న మహనీయు డన్నాడు.గత 2సంవత్సరాల క్రితం బియ్యంతో,మరోసారి అవాలతొను చిత్రించాన న్నాడు.ఈ దృశ్యాన్ని చూసి రామకోటి రామరాజును భక్తిని చాటడంలో మరో రామదాసు అని పలువురు అభినందించారు.

TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక



# నీలం మధు ముదిరాజ్ గెలుపు ఖాయం

### సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ డిసిసి ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేష్ గౌడ్

గజ్వేల్,మర్కుక్,మే,10,మనసాక్షి గొంతుక



గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసిన,రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని జిల్లా కాంగ్రెస్ డిసిసి ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేష్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గెలుపు కై శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో బబ్బూరి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఒకప్పుడు మెదక్ నుండి ఇందిరా గాంధీ గెలిచిన గడ్డపై,ఈ ఎన్నికల్లో బీసీ బిడ్డ అయినటువంటి నీలం మధు నీ భారీ మెజార్టీతో గెలిపించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకుందాం అని అన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ,ఇందిరమ్మ రాజ్యంలో సాధించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో చూడబోతున్నామని అన్నారు.దానికి నిదర్శనమే మహిళలకు ఉచితం బస్సు ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా,500 కే గ్యాస్ సిలిండర్,ఆగస్టు 15వ రోజున రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం వంటి పథకాలను తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ అభివృద్ధి గా భావించవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అతి తొందరలో ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని అన్నారు.

# గజ్వేల్ నియోజకవర్గంలో ముదిరాజుల సత్తా చాటుదాం

### – బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు అండగా నిలుద్దాం
### – రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

గజ్వేల్,మే,10,మనసాక్షి గొంతుక



రాష్ట్రంలో ముదిరాజుల సంక్షేమానికి కృషిచేసిన బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు అండగా నిలిచి ఇక్కడి నుండి ఎంపీగా పోటీ చేస్తున్న మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని ఆశీర్వదించి సత్తా చాటుదామని,ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు, నాచగిరి ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ లో ముదిరాజ్ ముఖ్యనేతల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ముదిరాజులు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతుగా నిలవాలని తీర్మానించారు. కెసిఆర్ పై ఎన్ని విమర్శలు వచ్చినప్పటికీ ముదిరాజుల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని చెరువులు,కుంటలు,ప్రాజెక్టులపై చేపలు పట్టే హక్కులు కల్పించిన ఘనత దక్కించుకున్నట్లు తెలిపారు.అంతేకాకుండా పట్టిన చేపలను విక్రయించేందుకు వాహన సదుపాయాలు కల్పించి ప్రోత్సహించిన కేసీఆర్ ను మరిచిపోవద్దని హితవు పలికారు.ముదిరాజుల ఆత్మగౌరవాన్ని పరిరక్షించే క్రమంలో కోకాపేటలో చక్కటి భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించి నిధులు సమకూర్చిన ఆయన సేవలు ఎప్పుడూ గుర్తుండిపోతాయని అన్నారు.అలాగే బిసి డి నుండి బీసీఏ రిజర్వేషన్ మార్పుకు కెసిఆర్ తన వంతు కృషి చేయగా,అండగా ఉండడం న్యాయంగా ఉంటుందని అన్నారు.ముదిరాజులు ఐక్యంగా ఉండి ముందుకు సాగుదామని,విడిపోతే గోసపడతామనే విషయాన్ని మర్చిపోవద్దని చెప్పారు. పూర్వ కలెక్టర్,ఇప్పటి బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి ప్రతి అంశంపై పూర్తి అవగాహన ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఆయనకు అండగా నిలుద్దామని అన్నారు. తద్వారా ఆయన ఏర్పాటు చేసే ట్రస్టు ద్వారా కూడా ముదిరాజులకు వివిధ రకాల సేవలు అందుతాయని వివరించారు.కాగా మొదటగా మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిలు ముదిరాజ్ ముఖ్య నేతలతో వీడియో కాల్ లో మాట్లాడడంతో పాటు ముదిరాజుల అభ్యున్నతికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నేతలు నర్సింలు, చంద్రం,అంజనేయులు, భాస్కర్,రమేష్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ మండల చేనేత విభాగము ఆధ్యక్షునిగా బిర్రు నర్సింహులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



మండలంలోని యెల్లంల గ్రామానికి చెందిన సీనియరు కాంగ్రెస్ నాయుకులు బిర్రు నర్సింహులు ని జిల్లా పార్టీ వారి సేవలను గుర్తించి జనగామ మండల చేనేతవిభాగము(సెల్) ఆధ్యక్షునిగా నియమించినారు.ఈ సందర్భంగా బిర్రు నర్సింహులు మాట్లాడుతూ నన్ను,నా సేవలను గుర్తించిన జిల్లా పార్టీ అధిష్ఠానానికి,జనగామ జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి,జిల్లా చేనేత విభాగము అధ్యక్షులు శామల పరమేశ్వర్ కు,జనగామ మండల పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డిమరియు ఎల్లంల గ్రామపార్టీ కార్యకర్తలకు అభినందలు తెలిపారు.అందరి సహకారంతో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని,చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ చేనేత రంగ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.జనగామ మండలము చేనేత విభాగ కార్యదర్శిగా కామిని మహేశ్ లను నియమించడం జరిగింది.



# జోరుగా ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి

### – చేవెళ్ల పార్లమెంటులో కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం
### – నందకిషోర్ గుప్తా బిజెపి రంగారెడ్డి జిల్లా ఉప అధ్యక్షులు

రాజేంద్ర నగర్ /మే 10/మన సాక్షి గొంతుక

చేవెళ్ల పార్లమెంట్, రాజేంద్ర నగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి శ్రేణులు ఓటర్లను కోరారు చేవెళ్ల ఎంపీ ఎన్నికల్లో కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా శుక్రవారం కిషోర్ గుప్తా ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రచారం నిర్వహించారు ఇంటింటికి తిరుగుతూ బిజెపికి ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు బిజెపి వల్ల దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు 5 ట్రిలియన్ డాలర్లతో భారత్ ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిర్మిస్తాం మరోసారి మూడోసారి మోదీని గెలిపిద్దామని ప్రచారం నిర్వహిరు ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్ బీజేపీ పార్టీ యువ నాయకులు, ఈ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా గుడిసె వాసులకు అన్నదానం...

### పొన్నం శ్రీకాంత్ సతీమణి కావ్య పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండల ముదిరాజ్ యువజన సమైక్య మండల అధ్యక్షులు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మండలంలోని మన్సాన్పల్లి గ్రామం చెందిన పొన్నం శ్రీకాంత్ సతీమణి పొన్నం కావ్య పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామంలోని 200 మంది నిరుపేద గుడిసె వాసులకు అన్నదానం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి ఎంతో కొంత సహాయం చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నామని అన్నారు. ముందు ముందు ఇలాంటి ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడతామని శ్రీకాంత్ దంపతులు తెలిపారు. గుడిసె వాసులు పొన్నం శ్రీకాంత్ కావ్య దంపతులకు నిండు నూరేళ్లు చల్లగా బ్రతకాలని అన్నదానం మహాదానమని ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నందుకు మీ దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని గుడిసె వాసులు అన్నారు.

# ఘనంగా బిజెపి సీనియర్ లీడర్ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీ విజిత్ వర్మ జన్మదిన వేడుకలు...



మన సాక్షి గొంతుక/కూకట్పల్లి/ ప్రతినిధి విఠల్

మా అన్న శ్రీ విజిత్ వర్మ జన్మదిన సందర్భంగా వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన హనుమాన్ నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ విఠల్. బీజేవైఎం కూకట్పల్లి కన్వీనర్ రామకృష్ణ ఉపేందర్ సంతోష్ రెడ్డి జోయల్ ముదిరాజ్ జావిద్ శ్రీనివాస్ ఈశ్వర్ క్రాంతి భరత్ రాజు నవీన్ తదితరులు పాల్గొన్నారు,

# వాసవి క్లబ్, వనిత గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ వితరణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

స్థానిక రైల్వే స్టేషన్ దగ్గర వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ వేసవిలో దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ వితరణ కార్యక్రమము చేపట్టామని మా క్లబ్బు విరివిగా సేవ కార్య క్రమాలు చేస్తామని అందులో భాగముగా ఈ కార్యక్రమము చేశామన్నారు.ఈ కార్యక్రమములో అధ్యక్షురాలు వరూధిని మాధం శెట్టి,పడకంటి రవీందర్,కార్యదర్శి గంగి శెట్టి అనుజ,కోశాధికారి పులిగిల్లా నాగమణి,కౌన్సిలర్ మహంకాళి హరిచందర్ గుప్తా,జోన్ ఛైర్మెన్ గట్టు వెంకటేశ్వర్లు,నంగునూరి లక్ష్మి నారాయణ,లక్ష్మి,పులిగిల్ల సోమరాజు,లగిషెట్టి వీరలింగం తదితరులు పాల్గొన్నారు.

# మోడీ గారే మళ్లీ కావాలంటున్నారు బిజేవైయేం సోషల్ మీడియా కన్వీనర్ సాయికుమార్...

మన సాక్షి గొంతుక/ కూకట్పల్లి/ ప్రతినిధి విఠల్.



బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు శేర్లింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీ నాయకులు రవికుమార్ యాదవ్ గారితో కలిసి భారీ బైక్ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పట్ల ప్రజలకు ఎంతో నమ్మకం ఉందని తాను రెండు లక్షల కోట్ల మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు తథ్యం

### –తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి

గజ్వేల్,మర్కుక్,మే,10,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలో పాములపర్తి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడప ప్రచారం చేయడం జరిగింది. బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే ఒక కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని ఒక బీసీ వర్గానికి చెందిన యువ కిరీటం నీల%శీ% మధు ముదిరాజు ఎంపీ అభ్యర్థిగా గెలిపించడం కోసం బీసీ వర్గానికి చెందిన ప్రతి ఒక్క ముదిరాజ్ ప్రజలు నీలం మధు ముదిరాజ్ గెలుపుకి మద్దతుగా ఉండాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటూ నీలం మధు ముదిరాజును ఎంపీగా చేసి పార్లమెంట్లో బీసీలకు జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ఎదిరించే విధంగా సామాజిక వర్గానికి అన్ని విధాలుగా తోడుంటూ పేదల పక్షాన చేయూతగా నిలబడుతూ డైనమిక్ లీడర్ గా ఎదగాలని కోరుకుంటూ పాములపర్తి గ్రామంలో ఈరోజు ప్రతి ఇంటి గడపకి వెళ్లి ప్రచారం చేయడం జరిగింది.హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్ పద్మ నర్సింలు,గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్, వార్డు మెంబర్ నాగరాజు,కాంగ్రెస్ పాములపర్తి యూత్ ప్రెసిడెంట్ డి కిషన్,ములుగు పరశు రాం,శ్రీ గిరిపల్లి మల్లేష్, సుధాకర్,కమలాకర్ రెడ్డి, వేణు,కనకయ్య,మహేష్, మల్లారెడ్డి,దేగల స్వామి, నవీన్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# చేబర్తిలో గడపగడపకు ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు

గజ్వేల్,మర్కుక్,మే,10,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో బిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మెదక్ పార్లమెంట్ సభ్యునిగా ప్రశ్నించే గొంతుకగా పార్లమెంటుకు పంపించాలని మండల వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,చేబర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు గ్యార మల్లేశం అన్నారు.మండలంలో చేబర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఉన్నత చదువులు చదివిన వెంకట్రాంరెడ్డి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. చదువు విలువ తెలిసినోడు గెలిచిన వెంటనే మెదక్ జిల్లాలో నిరుద్యోగ యువతకు పివిఆర్ ట్రస్ట్ పేరుతో కోచింగ్ సెంటర్లు మరియు పట్టుదలతో చదువుతున్న వారికి ఉచిత విద్య వంటి అవకాశాలు మనస్సాక్షిగా కల్పిస్తాను అన్నటువంటి నాయకునికి ఈ ఎన్నికల్లో పట్టం కట్టాలని అన్నారు.కారు గుర్తుకు ఓటు వేసి వెంకట్రాంరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గ్యార మల్లేశం, చేబర్తి తాజా మాజీ సర్పంచ్ ఎర్రబాగు



అశోక్,తాజా మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బారి రాములు గౌడ్,రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షుడు జాలని బల్ నరసయ్య,గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు తోట ఆంజనేయులు,జయరాం, చాట్లపల్లి బాల నర్సయ్య, కొండ గాలేష్,బిఆర్ఎస్ నాయకులు తోట గంగాధర్, తోట బాలకృష్ణ,శమ్మని వెంకటేష్,బబ్బురి జగదీష్ గౌడ్,శమ్మని భాస్కర్,గ్యార శ్రీశైలం,ర్యాకం కనకయ్య, శమ్మని రాజు,ర్యాకం అనిల్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ పార్టీ

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో





కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్, చరికొండ గ్రామాలలో కడ్తాల్ మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ లు ముఖ్య అతిధులుగా హాజరై ప్రసంగిస్తూ గత ఎన్నికలలో అమలు కానీ అబద్ధపు, మోసపూరిత హామీలను ఇచ్చి ప్రభుత్వాలను ఏర్పాటు చేసి మోసం చేసిన కాంగ్రెస్, బిజెపి పార్టీలను భూస్థాపితం చెయ్యాలి, ఇచ్చిన హామీలను సకాలంలో నెరవేర్చిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కేసీఆర్ గురుకుల పాఠశాలను బలోపేతం చేయడానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను నియమిస్తే గురుకులాల్లో చదివే విద్యార్థులను తన కుటుంబ సభ్యులుగా భావించి వారి ఉజ్వల భవిష్యత్తు బంగారు బాటలు వేయించి విజయవంతంగా తన బాధ్యతను నిర్వహించిన సమర్ధుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, అలాంటి ప్రవీణ్ కుమార్ నేడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మన ముందుకు వచ్చిన నాయకుడిని గెలిపిస్తే మన సమస్యలకు పార్లమెంట్లో ఆయన గలమై వినిపిస్తాడని, మన అమూల్యమైన ఓటును కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్ నాయక్, ప్యాక్స్ ఛైర్మన్ గంప వెంకటేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జోగు వీరయ్య, సర్పంచులు నక్కపోతుల యాదయ్య, లాల్కోట భారతమ్మ నర్సింహా, ఉప సర్పంచ్ లు నరేష్, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నరేష్, వినోద్ మరియు బిఆర్ఎస్ ముద్విన్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శంషాబాద్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**- శంషాబాద్ మున్సిపల్ బీ ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మేకల ఆనంద్ ముదిరాజ్ తో పాటు 100 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బిజెపిలో చేరిక**

**- చేవెళ్ల పార్లమెంట్ స్థానం విజయం సాధించి నరేంద్ర మోదీకి గిఫ్ట్ ఇవ్వాలి**

**- బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నందకిషోర్**

మన సాక్షి గొంతుక /మే 10(రంగా రెడ్డి జిల్లా బ్యూరో

భారతీయ జనతా పార్టీ లోకి బీఆర్ఎస్ శంషాబాద్ మున్సిపల్ యూత్ అధ్యక్షుడు మేకల ఆనంద్ ముదిరాజ్ తో పాటు 100 మంది , బీఆర్ఎస్, నాయకులు కార్యకర్తలు, చింతల నందకిషోర్ నాన్వల కుమార్ కొనమల దేవేందర్ ఆధ్వర్యంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నందకిషోర్ గుప్తా మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని శంషాబాద్ మండల మున్సిపాలిటీలో బిజెపికి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శంషాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు దేవేందర్, రాష్ట్ర నాయకులు శంకరప్ప హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. గల్లీ లో ఎవరు ఉన్నా ఢిల్లీలో ప్రధానిగా నరేంద్ర మోడీ ఉండాలని కమలం గుర్తుపై ఓటు వేసి గోమాస శ్రీనివాస్ భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. నరేంద్ర



మోడీ చేసినటువంటి అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఫేక్ వీడియోలతో గ్యారడి మాటలతో భారతీయ జనతా పార్టీని అభాసు పాలు చేస్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎప్పటికైనా రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి రిజర్వేషన్లను ఎత్తివేయడం కాక. ముస్లిములకు ఉన్నటువంటి నాలుగు శాతం రిజర్వేషన్లను ఎత్తివేసి ఎస్సి, ఎస్టీ ఓబీసీలకు వర్తింప చేస్తారని అన్నారు.అలాగే ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ పై అప్రమత్తంగా ఉంటూ ప్రజలందరూ కమలం గుర్తుపై ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించి నరేంద్ర మోడీ గిఫ్ట్ గా అందించాలనీ అన్నారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు శంకరప్ప బతు%బ%కు శ్రీనివాస్ యాదవ్ భాస్కర్ రెడ్డి వంశి యాదవ్ బండి శ్రీనివాస్ మెట్టు రమేష్ సిమ్లా శ్రీధర్ రాహుల్ అప్ప వీరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

గజ్వేల్,మర్కుక్,మే,10,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రానికి చెందిన ఇసకంటి మల్లయ్య (63) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ మర్కుక్ మండల్ అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి బిజెపి నాయకులతో కలిసి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల్ మాజీ అధ్యక్షులు రమేష్ గుప్తా స్థానిక ఎంపిటిసి చైతన్య శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బౌరంపేట్ బిజెపి నేత జీవన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు...


మన సాక్షి గొంతుక/మేడ్చల్ మల్కాజ్గిరి/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్...

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ గ్రామం బిజెపి నేత జీవన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు తన వ్యవసాయ క్షేత్రంలో బిజెపి నాయకులు పార్టీ శ్రేణులు మధ్యలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ... నా పుట్టినరోజు వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు మరియు బిజెపి అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న నేను కట్టుబడి ఉంటానని ప్రజలకు అనునిత్యం వారి సేవకై అహర్నిశలు కష్టపడతారని తెలిపారు.



# 6 గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు..

**కుందూరు రఘువీరారెడ్డి గెలుపు పక్క..**





మన సాక్షి గొంతుక/నాగార్జునసాగర్/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లి మెల్లిసురేష్..

నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు....గుర్రంపోడు మండలం తేనెపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న తేనెపల్లి మాజీ సర్పంచ్ చనమల రజిత ప్రతాపరెడ్డి నల్గొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించడం జరిగింది. అలాగే హస్తం గుర్తు ఈవిఎం పై మూడవ నెంబర్ బటన్ నొక్కి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తేనెపల్లి ప్రజలను కోరారు .ప్రచారంలో పాల్గొన్న నాయకులు చనమల యాదవ రెడ్డి, శివర్ల శ్రీను, శివర్ల శేఖర్ ,బొడ్డు వెంకన్న, తరి వెంకటయ్య, బొడ్డు కిరణ్, తరి యాదయ్య ,పందుల మల్లయ్య, బొడ్డుపల్లి కొండల్ ,కొండల్,తవిటి వెంకన్న,పల్లెటి శివ,శివర్ల యాదగిరి, ఏర్పుల రవి, శివర్ల కోటేష్, కొండ్రెడ్డి అంజయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/నర్మెట్ట:

మండలంలోని వెల్దండ గ్రామంలో శుక్రవారం రోజు బీజేపీ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించార.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటి కి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ప్రచారంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప,అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీను మాట్లాడుతూ భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆయుష్మాన్ భారత్,ఉజ్వల యోజన,స్వచ్ఛ భారత్,మరుగు దొడ్ల నిర్మాణం, ఘరిబ్ కళ్యాణ్ యోజన,కిసాన్ సమృద్ధి యోజన,పేదలకు ఉచిత రేషన్ బియ్యం,370 ఆర్టికల్ రద్దు,గ్రామీణ అవాస్ యోజన,కేంద్ర ప్రభుత్వ పథకాలను నరేంద్రమోదీ గత పది సంవత్సరాల్లో పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని ఇంటిటింటికి వివరిస్తూ మూడో సారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలంటే ప్రతి ఒక్కరిరూ బీజేపీ అభ్యరులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు శాతేల్లి రాజు,బిజేవైయం నర్మెట్ట మండల ఉపాధ్యక్షులు బొల్లం అవినాష్,సోషల్ మీడియా కన్వీనర్ కళ్యాణము మోహన్ భాష,బూత్ అధ్యక్షులు వడ్డేపల్లి కిరణ్,వెంకటేష్, ప్రశాంత్ మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక


# బిజెపి బిఆర్ఎస్ పార్టీలను తరిమికొట్టండి

**- లక్ష మెజార్టీతో కడియం కావ్యను గెలిపించుకుందాం**
**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా చైర్మన్ పెరుమాండ్ల రామకృష్ణ**



ప్రజా గొంతుక న్యూస్: శాయంపేట 10/05/24

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం బిజెపి బిఆర్ఎస్ పార్టీలను తరిమికొట్టి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు.మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా కార్యదర్శి తుడుం మహేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ కమిషన్ వేస్తానని నరేంద్ర మోడీ చెప్పినందుకే మాదిగలు బిజెపి పార్టీకి ఓటేయాలని చెప్పడం హాస్యాస్పదమన్నారు. బిజెపి పార్టీకి ఎస్సీల ఆత్మకూరు తాకట్టుపెట్టి నరేంద్ర మోడీకి మందకృష్ణ మాదిగ వత్తాసు పలకడం సరైనది కాదన్నారు. దేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ టీ ప్రజలు కాంగ్రెస్ పార్టీనీ ఆదరిస్తున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం హయాంలో దేశంలో ఎక్కడ పడితే అక్కడ మతకలహాలు మహిళలపై హింస అణగారిన వర్గాలపై దాడులు ఊచకోతలు చేస్తుంటే దళితులు బిజెపి పార్టీకి ఓటేయాలని మందకృష్ణ మాదిగ పనిగట్టుకుని ప్రచారం చేయడం అవివేకమన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు లక్ష మెజార్టీ ఇచ్చి పార్లమెంట్ అభ్యర్థి కడియం భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో నరహంతక పాలన కొనసాగిస్తున్న బిజెపి పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, బడుగు బలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రినీ చేస్తే సామాన్య ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పత్తిపాక ఎంపీటీసీ గజ్జి ఐలయ్య చిట్టి రెడ్డి జంగారెడ్డి వెంకట్ రాజి రెడ్డి వలి హైదర్ తుడుం చంద్రమౌళి గన్నారపు సుజిత్ కత్తి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**
**- పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుంచి ఎన్నికల ప్రచారం నిలిపివేయాలి**
**- పోలింగ్ అనంతరం ఈవిఎం యంత్రాల తరలింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు**
**- లోక్ సభ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**






మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(మే -10):

లోక్ సభ ఎన్నికల పోలింగ్ పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్,ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు లోక్ సభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్,రోహిత్ సింగ్ ల తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు శుక్రవారంతో ముగిసినందున పార్లమెంటు నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ లను ఎక్స్ చెంజ్ చేసుకొని,మే 12 నాటికి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నుంచి జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్, నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాల రిపోర్ట్ అందజేయాలని, పోస్టల్ ఓట్ల నమోదు సంబంధిత సమాచారం వివిధ రాజకీయ పక్షాలకు తెలియ జేయాలని, పోస్టల్ బ్యాలెట్ లను పార్లమెంటు నియోజకవర్గం కౌంటింగ్ కేంద్రాల స్ట్రాంగ్ రూములకు కట్టుదిట్టంగా తరలించి భద్రపర్చాలని అన్నారు.ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందని,సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు,అభ్యర్థులకు సమాచారం అందించాలని,ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు.పోలింగ్ రోజు,పోలింగ్ ముందు రోజు వార్త పత్రికలలో జారీ చేసే ప్రకటనలకు తప్పని సరిగా జిల్లా ఎం.సి.ఎం.సి. కమిటీ ఆమోదం తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయం ముగిసిన తరువాత ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, డబ్బు,మద్యం పంపిణీ కాకుండా చూడాలని,వాటిపై సి విజిల్,1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలలో తనిఖీలు ముమ్మరం చేయాలని,ముఖ్యమైన కూడలీ లలో ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు,రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అవసరమైన వసతులు కల్పించాలని,పోలింగ్ బృందాలకు పోలింగ్ సామాగ్రి అందజేసి వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు మే 12 సాయంత్రం నాటికి చేరుకోవాలని అన్నారు.ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మహిళా, దివ్యాంగుల,మోడల్,యూత్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని,మాక్ పోల్ అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని,ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం వివరాల నివేదికను సమర్పించాలని అన్నారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల వెబ్ క్యాస్టింగ్,సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.సెక్టార్ అధికారులు రిజర్వ్ ఈవీఎం యంత్రాలతో సన్నద్ధంగా ఉండాలని,ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ సమయంలో ఈవీఎం యంత్రాలు మరమ్మత్తుకు గురైతే వెంటనే రీప్లేస్ చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఉండాలని అన్నారు.పోలింగ్ కంటే ముందు ప్రతి ఓటర్ వద్ద తప్పనిసరిగా ఓటర్ సమాచార స్లిప్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.పోలింగ్ ముగిసిన తర్వాత సంబంధిత నివేదికలు తయారుచేసి పోలింగ్ సామాగ్రితో రిసెప్షన్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు.పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ వరకు ఈవీఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో ఈవిఎం యంత్రాలను భద్రపరిచి సీల్ చేయాలని అన్నారు.ఎన్నికలకు సంబంధించిన నివేదికలను సకాలంలో సమర్థవంతంగా సమర్పించా లని,రిపోర్టింగ్ సమయంలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వవద్దని అన్నారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ....... ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అవసరమైతే అదరపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.జనగామ జిల్లాలో 869 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్,162 పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం నిర్వహించే మాక్ పోల్ నివేదిక,ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.రిసెప్షన్ కేంద్రం నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూములకు పోలింగ్ ఈవీఎం యంత్రాలు తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని,రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన మేర అదనపు సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన టేబుల్లు ఏర్పాటు చేయాలని,ప్రతి టేబుల్ వద్ద పోలింగ్ కేంద్రాల వివరాలు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు.సెక్టార్ అధికారుల వద్ద ఉన్న ఈవీఎం యంత్రాలు ఎట్టి పరిస్థితులలో వాహనంలో నుంచి బయటకు తీయవద్దని,పోలింగ్ కేంద్రంలో ఈవీఎం యంత్రాలు మరమత్తుకు గురైనప్పుడు మాత్రమే సెక్టార్ అధికారులు ఈవీఎం యంత్రాలను రీప్లేస్ చేయాలని అన్నారు.పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో,విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు.పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు,ఆర్డీవోలు జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు దేవరాయి కొమరయ్య,డి.ఎస్.వెంకన్న , కలెక్టరేట్ ఏవో రవీందర్,ఎన్నికల సెక్షన్ అధికారి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.





# పట్నం సునీత మహేందర్ రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలి..

**- మహిళలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..**
**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి..**

మన సాక్షి గొంతుక/మేడ్చల్ మల్కాజ్గిరి/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..

మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి లోని %ఖఎ=% కన్వెన్షన్ హాల్ నందు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజానోళ్ల లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన నారి న్యాయ్ సమ్మేళనం కి ముఖ్య అతిధిగా అల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ అల్కాలాంబ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు , ఏఐసీసీ కుత్బుల్లాపూర్ పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ జ్యోతి మణి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి , కుత్బుల్లాపూర్ కో ఆర్డినేటర్ శోభారాణి , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,టిపీసీసీ ప్రధాన కార్యదర్శిలు నర్సారెడ్డి భూపతి రెడ్డి ,జ్యోత్స్న శివా రెడ్డి ,పున్నా రెడ్డి , %చీవీజ% మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి , మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రము లో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేసిందని ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్ట మొదటిగా మహిళల కోసం మహాలక్ష్మి పథకం ద్వారా %=ఒజ%లో ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్ రు.500కె వంటి పథకాలను అమలు చేసిందని, రాహుల్ గాంధీ ప్రధాని అయితే ప్రతి మహిళకు ఏడాదికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందుతుందని, 3 రోజుల్లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని మహిళలు తప్పకుండ తమ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక.

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సామాజికవేత్త, నల్ల నాగుల వెంకటాచారి**




మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనికాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సామాజికవేత్తనల్ల నాగుల వెంకటాచారి ఆధ్వర్యంలో వి ఎస్ ఆర్ నగర్ మరియు కట్కూరు గ్రామం నుండి బీఆర్ఎస్ మరియు బిజెపి నుండి భారీగ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు నచ్చిపార్టీలో చేరుతున్నామని అన్నారు, నల్ల నల్ల నాగులవెంకటాచారి మాట్లాడుతూ,భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి అత్యధిక మెజారిటీతో గెలిపించుట కొరకు బచ్చన్నపేట మండలంలో మెజారిటీ వచ్చే దిశగా అహర్నిశలు కృషి చేస్తూ తన క్లస్టర్ గ్రామాల కార్యకర్తలను సమన్వయపరుస్తూ గత నాలుగు రోజులుగా వివిధ పార్టీల నుంచి వచ్చే నాయకులను కార్యకర్తల చేరికలపై దృష్టి పెట్టడం జరిగింది పార్టీలో ఉన్న కార్యకర్తలకు గానీ కొత్తగా పార్టీలోకి వస్తున్న కార్యకర్తలకు మీకు కష్టసుఖాలలో పూర్తిగా నేను ఉన్నాను అని భరోసా కల్పించారు, కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ఎంతగానో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, ఏకకాలంలో ఆరు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.



# బీజేపీతోనే దేశం పురోగతి

మన సాక్షి గొంతుక/జనగామ రూరల్:

బీజేపీతోనే దేశం అభివృద్ధి చెందుతుందని,కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ నాయకులు అన్నారు.శుక్రవారం మండలంలోని పెంబర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం లో భాగంగా గ్రామంలో విస్తృతంగా ప్రచారంను నిర్వహించారు.ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ల నుకలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.మోదీ నాయకత్వంలో దేశం అద్భుతమైన పురోగతి సాధిస్తోందని,అంతర్జాతీయంగా భారత్ అత్యంత కీర్తి ప్రతిష్ఠలు సాధిస్తుందన్నారు.అన్నివర్గాలను అభివృద్ధి పథంలో నిలవాలంటే మోదీనాయకత్వమే సరైనదన్నారు.మూడోసారి మోదీనిప్రధానమంత్రిని చేసుకుంటే ప్రపంచంలో మూడోఆర్థికశక్తిగా భారత్ అవతరిస్తుందన్నారు.పదేళ్లలో మోదీ సర్కార్ పై ఒక్క అవినీతి ఆరోపణ కూడారాలేదన్నారు.పారదర్శకత పాలనతో ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బండ మల్లిఖార్జున్,బండ శ్రీనివాస్,సీనియర్ నాయకులు బాలగాని శ్రీనివాస్,బుడిగే శ్రీనివాస్,సోమిషెట్టి లక్ష్మణ్,గోలనుకొండ శ్రీనివాస్,కేశవపట్నం శ్రీమన్నారాయణ, బండ సత్తయ్య,అయిలా రాజు,తదితరులు పాల్గొన్నారు.

# బూర నర్సయ్య గెలుపుకై బీజేపీ నాయకుల విస్తృత ప్రచారం






మన సాక్షి గొంతుక/జనగామ రూరల్:

బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ అధ్యక్షతన మండలంలోని ఎర్రగొల్లపహాడ్, యశ్వంతపురం, చీటకోడూర్, అడవికేశ్వాపూర్, సిద్దెంకి, గానుగుపహాడ్, శామీర్పేట్ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోరుతూ నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి ని చేయాలని కోరుతూ గడపగడప ప్రచారం నిర్వహించారు.గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధులు ఇస్తుందని ప్రతి ఒక్కరికీ తెలియజేస్తూ,ఉచిత రేషన్ బియ్యం తో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మోడీని ప్రధానిని చేయాలని కోరారు.అడవికేశ్వాపూర్ గ్రామంలోని 184 వ బూత్ తండ లో ఈ రోజు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.దేశ రక్షణ మరియు ఆర్థిక వ్యవస్థ ధృడంగా ఉండటానికి మోడి చేసిన కృషి గురించి ప్రజలకు అవగాహన కల్పించడం తో పాటు బీజేపీ పార్టీ భువనగిరి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ తీసుకొచ్చిన ఎయిమ్స్ హాస్పిటల్ బీబీనగర్, చంపక్ హిల్స్ లో మాత శిశు సంరక్షణ కేంద్రం జనగాం,పాస్ పోర్ట్ కేంద్రం భువనగిరి లాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాల గురించి వారికి వివరించి కమలం గుర్తుకు ఓటు వేసి బూర నర్సయ్య గౌడ్ కి అఖండ విజయం అందించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్,చింతకింది సంతోష్, శానబోయిన మహిపాల్,జె.ఆర్.వి.ఎన్ రెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బిజ్జ రమేష్,గడ్డం శ్రీను,సోషల్ మీడియా కన్వీనర్ ఉత్కం గణేష్ గౌడ్, మార్క రఘు గౌడ్,బీజేపి జనగామ మండల కోశాధికారి విశ్వనాథుల రాజు,183 బూత్ అద్యక్షులు యాట యాకయ్య,ఉపాధ్యక్షులు బానోత్ నర్స,184 బూత్ అద్యక్షులు బానోత్ నరేందర్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ను గెలిపిస్తాయి...

పోచారం 10 మే (మన సాక్షి గొంతుక)

మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్, రాజీవ్ గృహకల్ప లో మల్కాజ్గిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా, టిపిసిసి ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్ ఆదేశానుసారంగా, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో, పోచారం మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ సారధ్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు మలిపెద్ది సుధీర్ రెడ్డి హాజరై ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరగని అభివృద్ధి పనులు, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో తప్పకుండా జరుగుతాయని. ఎలక్షన్ కు ముందు ఇచ్చిన హామీలను బీద బడుగు బలహీనవర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ఇప్పటికే ప్రజలు పొందుతున్నారని అందులో ఐదు పథకాలు పూర్తిగా అమలు జరిగాయని, మిగతా సంక్షేమ పథకాలు పార్లమెంట్ ఎన్నికలు పూర్తిగా కాగానే అవి కూడా అమలులోకి వస్తాయని. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోటే సాధ్యమవుతుందని, మరి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు మాయ మాటలు చెప్పడమే తప్ప అభివృద్ధి చేయరని, కనుక మల్కాజ్గిరి పార్లమెంటు మహిళా అభ్యర్థి అయిన కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన సునీత మహేందర్ రెడ్డి ని హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం నరసింహారెడ్డి, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దేవేందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు మాజీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వుల్లెంగుల బలరాములు, గోకవరం ఆంజనేయులు గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాలకూరి నాగరాజ్ గౌడ్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ





సెల్ అధ్యక్షుడు వరికుప్పల వెంకటేష్, మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, పోచారం మున్సిపల్ కంటెస్టెంట్ కౌన్సిలర్ వరికుప్పల అనిత వెంకటేష్, రవీందర్ బాబు, గంధ మల్ల రమేష్ కుమార్ గౌడ్, జాఫర్ హుస్సేన్, మరియు సిపిఐ నాయకులు ఈశ్వర్, యు. వెంకటేష్, శశిమోహన్, నరేష్ గౌడ్, మధుకర్ రెడ్డి, వినయ్ మహిళా నాయకురాలు శశికళ, వంగాల లక్ష్మి, పద్మావతి, పావని.పాల్గొన్నారు.





# ఇచ్చిన మాటకు కట్టుబడేది కాంగ్రెస్ పార్టీ

## జనగామ జిల్లా యువ నాయకులు జిల్లా సందీప్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని జనగామ జిల్లా యువ నాయకులు జిల్లా సందీప్ అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో , ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పాల్గొనగా సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, మహాత్మ చారి , లతో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను ఎన్నికల కోడ్ ఉన్న కారణంగా కొన్ని పథకాలు నిలిచిపోయాయి.ఎన్నికల తర్వాత వీటన్నింటిని పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందేలా సీఎం ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు.ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు.అందుకు రైతులు నిరాశ పడాల్సిన అవసరం లేదని అందరి ఖాతాల్లోకి త్వరలోనే రుణమాఫీ వస్తుందని చెప్పారు. ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డులు, అర్హులకు పెన్షన్లు రైతుబంధు కౌలు రైతులకు 12000 తదితర పథకాలు త్వరలోనే అమలు అవుతాయని చెప్పారు. అందుకు చామల కిరణ్



కుమార్ రెడ్డిని ని భారీ మెజారిటీతో గెలిపించాలని దేశం కోసం ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ ప్రాణాలు అర్పించిన కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేద మహిళలకు సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు చొప్పున వారి వారి ఖాతాలోకి జమ చేస్తారన్నారు. మిగతా 5 పథకాలను కూడా పూర్తిస్థాయిలో అమలు చేసేలా కేంద్రం మ్యానిఫెస్టో విడుదల చేశారన్నారు. ఈ సందర్భంగా గుర్రపు బాలరాజు, సందెల రాములు, హరికృష్ణ, ఈదులకంటి ప్రతాపరెడ్డి, కనకయ్య ,అవధూత శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గులాబీమయమైన బచ్చన్నపేట



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రం కార్యకర్తలతో నాయకులతో ప్రజలతో గులాబీ మాయమైంది . గోపాల్ నగర్ చౌరస్తా నుండి బచ్చన్నపేట చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలకై , ప్రశ్నించే గొంతుక, పోరాడే వ్యక్తి క్యామ మల్లేశంను గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆనాడు కెసిఆర్ ప్రభుత్వంలో వచ్చిన పథకాలను ఇప్పటి ప్రభుత్వం అమలు చేయకుండా నిలిపివేస్తుంది అని అన్నారు. మళ్లీ 24 గంటలు కరెంటు, చెరువులు నీటితో కళకళలాడాలన్న, అప్పటి పథకాలు రావాలన్నా, ఎంపీ ఎన్నికలలో కెసిఆర్ కారు గుర్తు పై ఓటు వేసి క్యామ మల్లేశంను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, రైతు బంధు





సమితి మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు బో డిగం చంద్రారెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి ,ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్,కొండి వెంకటరెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, ఫిరోజ్ ,షబ్బీర్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు